సాక్షి ప్రకాశం

ఆదివారం । 28 । జూలై । 2024



ఇదేం నాటకాలు మోదీ

కేంద్ర బడ్జెట్‌లో రైతులకు అన్యాయం చేశారని, అందుకు నిరసనగా ఈనెల 29న బడ్జెట్ ప్రతులు దహనం చేయనున్నట్లు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రంగారావు అన్నారు. - 8లో..



అమరవీరుల త్యాగాలు స్మరించుకోవాలి

అమరవీరులైన సైనికుల త్యాగాలు స్మరించుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. - 8లో..

గరిష్టం/కనిష్టం
34/29

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడా చిరుజల్లులు పడవచ్చు. రాత్రి చల్లనిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

పొగాకు ధర గరిష్టంగా రూ.362

● పొగాకు చూర కేజీ రూ.150



పొదిలిలో వేలానికి సిద్ధంగా ఉన్న చూర బేళ్లు

ఒంగోలు సెంట్రల్: ఒంగోలు రీజియన్ పరిధిలో పది కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్ల ప్రారంభం కాగా, పొదిలిలో మాత్రం పొగాకు చూర కొనుగోలు చేశారు. రీజియన్ పరిధిలో పొగాకు ధర శనివారం గరిష్టంగా కేజీ రూ.362 పలికిందని, పొగాకు చూర గరిష్ఠంగా రూ.150 పలికిందని ఆర్ఎం లక్ష్మణరావు తెలిపారు. రీజియన్ పరిధిలోని 10 కేంద్రాల్లో 6865 బేళ్లు రాగా, 5799 బేళ్లు వ్యాపారులు కొనుగోలు చేశారు. 1066 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. ఒంగోలు (పేర్నమిట్ట), వెల్లంపల్లి, ఒంగోలు, కొండపి, టంగుటూరు కేంద్రాల్లో 116వ రోజు వేలం పాటలో 4042 బేళ్లు రాగా, 3445 వ్యాపారులు కొనుగోలు చేశారు. 597 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. అందులో కేజీ గరిష్ట ధర రూ.362, కనిష్టంగా రూ.205, సరాసరి రూ. 294.73 వచ్చింది. కందుకూరు-1, 2, కనిగిరి, డీసీపల్లి, కలిగిరి, తదితర కేంద్రాల్లో 110వ రోజు వేలం పాటలో 2823 బేళ్లు రాగా, 1354 బేళ్లు కొనుగోలయ్యాయి. 469 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. అందులో గరిష్టంగా రూ.360, కనిష్ట ధర రూ.205, సరాసరి రూ.289.24 పలికింది.

పొగాకు చూర కొనుగోలు ఇలా...

పొదిలి కేంద్రంలో పొగాకు చూర వేలం పాటలో 159 బేళ్లు రాగా, 115 బేళ్లు కొనుగోలయ్యాయని, 44 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారని తెలిపారు. అందులో గరిష్టంగా రూ.150, కనిష్ట ధర రూ.60, సరాసరి రూ.74.60 పలికింది.

మోనోడాన్ ముంచేసింది..

ఒకప్పుడు ఆక్వా రైతులకు సిరులు కురిపించిన మోనోడాన్ బ్లాక్ టైగర్ రొయ్య సీడ్ ఇప్పుడు రైతులను నిండా ముంచుతోంది. గత రెండేళ్లుగా ఈ కంపెనీ రొయ్య సీడ్ తెగుళ్లతో ఎదుగుదల లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 2023 జనవరి సీజన్‌లో కొత్త జబ్బులతో పంట పూర్తిగా పోయింది. 2024 జనవరి సీజన్‌లోనూ పంట కాలం ముగుస్తున్నా రొయ్యల ఎదుగుదల లేదు. పట్టుమని పది గ్రాములు (వంద కౌంట్) కూడా పెరగలేదు. ఇందుకు నాసిరకం సీడే కారణమని, మోనోడాన్ సాగుతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు.

- నాసిరకం రొయ్య సీడ్ విక్రయిస్తున్న గుజరాత్ కంపెనీ
- తెగుళ్లతో ఎదుగుదల నిలిచిన రొయ్య
- ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో రెండు సీజన్లలో 25 వేల ఎకరాల సాగు
- గడచిన రెండు సీజన్లలో రూ.850 కోట్లు నష్టపోయిన రైతులు
- ప్రస్తుతం గుజరాత్ బీఎంసీ ద్వారా నాసిరకం సీడ్ విక్రయాలు
- ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలంటున్న రైతులు



ఒంగోలు సెంట్రల్: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో రెండు సీజన్‌లలో 25 వేల ఎకరాల్లో ఈ రకం రొయ్య సాగు చేశారు. ఎకరా సాగుకు సీడ్ రూ.40 వేలు, ఫీడ్, కెమికల్స్, విద్యుత్ చార్జీలు కలిపి రూ.3 లక్షలు ఖర్చవుతుంది. ఈ లెక్కన గత ఏడాది జనవరిలో రైతులు 15 వేల ఎకరాలు సాగు చేయగా రూ.510 కోట్లు నష్టం వచ్చినట్లు ఆక్వా రైతు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈఏడాది జనవరిలో 10 వేల ఎకరాల్లో సాగు చేయగా రూ.340 కోట్లు.., మొత్తం రెండు సీజన్లలో రూ.850 కోట్లు నష్టపోయారని చెప్పారు. ప్రస్తుతం సీజన్‌లో ఏ పంట సాగు చేయాలో అర్థం కాక ఆక్వా రైతులు తలలు పట్టుకుంటున్నారు.

గుజరాత్‌కు చెందిన వైష్ణవి హేచరీస్ కంపెనీ అమెరికన్ కంపెనీతో ఒప్పందం చేసుకొని మోనో టెక్నాలజీ (మోనోడాన్ బ్లాక్ టైగర్) సీడ్‌ను దేశవ్యాప్తంగా సరఫరా చేస్తోంది. రెండేళ్ల కిందటి వరకు పసిఫిక్ మహా సముద్రం నుంచి తల్లి రొయ్యలు (60 నుండి 70 గ్రాములు) మన దేశానికి తెచ్చేవారు. వాటిని హేచరీస్‌లో క్రాసింగ్ చేసి, గుడ్లు పెట్టించి పొదిగించేవారు. ఒక్కో పిల్లను 99 పైసలకు రైతులకు విక్రయిస్తున్నారు. మిగిలిన రకాల సీడ్ ఒక్కో పిల్ల 30 నుంచి 40 పైసలకే దొరుకుతున్నా, అధిక దిగుబడి వస్తుందన్న కారణంతో ధర మూడింతలు ఎక్కువైనా రైతులు మోనోడాన్ వైపు మొగ్గారు. రైతులు ఆశించినట్లుగానే ఆరు నెలల్లోనే ఒక్కో రొయ్య వంద గ్రాముల దిగుబడి ఇచ్చింది. పది కౌంట్ (కిలోకు పది రొయ్యలు) అందించి సంచలనం సృష్టించింది. కిలో రూ.1200పైగా ధర పలికి రైతులకు కాసులు కురిపించింది.

నాసిరకం సీడ్ వల్లే నష్టం



రైతులకు హేచరీస్ మోనోడాన్ బ్లాక్ టైగర్ పేరుతో నాసిరకం సీడ్‌ను సరఫరా చేసింది. అందువల్లే నాలుగు నెలలవుతున్నా రొయ్య 10 నుంచి 15 గ్రాముల లోపే పెరుగుతోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ (సీఏఏ), ఏపీ మత్స్య శాఖ కంపెనీ నుంచి పరిహారం ఇప్పించాలి. నాసిరకం సీడ్ అంటగట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

– దుగ్గినేని గోపీనాథ్, రొయ్య రైతు సంఘం ఏపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ

తీవ్రంగా నష్టపోయాం



50 ఎకరాల్లో మోనోడాన్ రొయ్య సాగు చేశా. నాసిరకం సీడ్ వల్ల ఎదుగుదల ఆగిపోయింది. రూ.70 లక్షలు నష్టం వచ్చింది. ప్రభుత్వం కంపెనీ వారిపై చర్యలు తీసుకుని మాలాంటి రైతులకు పరిహారం ఇప్పించాలి.

– కె శ్రీనివాసరాజు, టంగుటూరు

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం



రైతుల నుంచి వినతులు వచ్చాయి. నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేస్తున్నాం. హేచరీస్ నెల్లూరు, తిరుపతి పరిధిలో ఉన్నాయి. వారికి జాబితా పంపి, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మత్స్యశాఖ జేడీ, ప్రకాశం జిల్లా



నాణ్యత లేని సీడ్‌తో నష్టాలు

మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో మోనోడాన్‌ను సరఫరా చేస్తున్న కంపెనీ అత్యాశకు పోయిందని, ఆ కంపెనీ పసిఫిక్ మహాసముద్రం నుంచి తల్లి రొయ్యలు తేకుండా గుజరాత్‌లోనే బ్రీడర్ మల్టీ సెంటర్ (బీఎంసీ) ఏర్పాటు చేసిందని, పసిఫిక్ సముద్రం నుంచి కేవలం 15 రోజుల లోపు వయస్సున్న పిల్లలను తెచ్చి అక్కడ క్రాస్ చేయిస్తోందని చెబుతున్నారు. అక్కడ ఉత్పత్తి చేసిన పిల్లలనే సొంత హేచరీస్ ద్వారా అమ్ముతోందని చెబుతున్నారు. వాస్తవానికి పసిఫిక్ మహా సముద్రం నుంచి తెచ్చే తల్లి రొయ్య ఖరీదు రూ.2 వేల వరకు ఉంటుంది. అదే 10 నుంచి 15 రోజుల పిల్ల ధర రూ.5 లోపే ఉంటుంది. దీంతో ఈ కంపెనీ కేవలం పిల్లలను తెచ్చి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. పైగా, ఆ బీఎంసీ ఉన్న ప్రాంతం చుట్టూ రొయ్యల సాగు అధికంగా ఉంటుంది. దీంతో కెమికల్ పొల్యూషన్ పెరిగిపోయి సీడ్ నాణ్యత రావటంలేదని, దాని వల్లే జబ్బులు పెరిగి దిగుబడి తగ్గిందని ఆక్వా నిపుణులు, రైతులు చెబుతున్నారు. తమిళనాడు, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో రైతల పరిస్థితీ ఇదేనని చెబుతున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని కంపెనీపై చర్యలు తీసుకొని, పరిహారం ఇప్పించాలని ఆక్వా రైతులు డిమాండ్ చేస్తున్నారు.



ఒంగోలులోని బాలసదనంను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

బాలసదనంలోని పిల్లలందరినీ స్కూల్‌కు పంపించాలి

● కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు సిటీ:

బాలసదనంలోని పిల్లలు కచ్చితంగా స్కూల్‌కు వెళ్లాల్సిందేనని, ఎవరినీ హోమ్‌లో ఖాళీగా ఉంచవద్దని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని బాలసదనం శిశుగృహాన్ని కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి పరిశీలించారు. శిశుగృహంలో ఉన్న పిల్లలు వారి తల్లిదండ్రుల పూర్తి వివరాలు, దత్తతకు ఎంత మంది పిల్లలు అర్హత కలిగి ఉన్నారు వారి వివరాలు తెలుసుకున్నారు. దత్తత ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బాలసదనంలోని పెద్ద పిల్లల వివరాలు తెలుసుకున్నారు. ఒక పాప చదువుకొనేందుకు ఆసక్తి చూపగా జరుగుమల్లిలోని కేజీబీవీలో 9వ తరగతి సీటును కలెక్టర్ ఇప్పించారు. మిగతా పిల్లల పూర్తి వివరాలు తెలుసుకొని వారి సమస్యల పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ కె.మాధురి, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి పి.దినేష్ కుమార్ పాల్గొన్నారు.

లోపాలు లేకుండా డిపార్టుమెంట్ పరీక్షలు

● డీఆర్వో విశ్వేశ్వరరావు



మాట్లాడుతున్న డీఆర్వో విశ్వేశ్వరరావు

ఒంగోలు సిటీ: ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే డిపార్టుమెంట్ పరీక్షలను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఆర్ఓ విశ్వేశ్వరరావు చెప్పారు. శనివారం ప్రకాశం భవనంలో డీఆర్వో ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జరిగే డిపార్టుమెంట్ పరీక్షల నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు డిపార్టుమెంట్ పరీక్షలు (2024 మే సెషన్) జిల్లాలోని 4 కేంద్రాల్లో జరుగనున్నాయని తెలిపారు. మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చి సోషల్ యాక్షన్ ఇండియా, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షలకు మొత్తం 1827 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఆబ్జెక్టివ్ పరీక్షలు ఉదయం సెషన్‌లో 10 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం సెషన్‌లో 3 నుంచి 5 గంటల వరకు, డిస్క్రిప్టివ్ పరీక్షలు ఉదయం సెషన్‌లో 10 నుంచి ఒంటి గంట వరకు, సాయంత్రం సెషన్‌లో 3 నుంచి 6 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా, ఆయా ప్రాంగణాల్లో ప్రాథమిక వైద్య శిబిరాలు, శానిటేషన్, తాగునీటి పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీసు అధికారులకు చెప్పారు. సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని స్పష్టం చేశారు. స్క్రైబ్ అవసరమైన అభ్యర్థులకు ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ సమకూర్చాలని చెప్పారు. పరీక్షల రోజుల్లో విద్యార్థులకు అవసరమైన రవాణా సౌకర్యాల పైనా దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ సురేష్‌కుమార్, ఏపీఎస్ ఆర్టీసీ డీఎం ఓ.శ్రీనివాసులు, ఏపీసీపీడీసీఎల్ డీఈఈ ఏ.పద్మావతి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఏపీపీఎస్సీ అధికారులు, పోలీసు, పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీరెళ్లే దారేదీ..!

ఆసియాలోనే అతిపెద్దదైన కంభం చెరువు ఆయకట్టు కింద పంట పొలాలకు నీరందించే ప్రధాన పంట కాల్వలు అధ్వానంగా మారిపోయాయి. చిల్లచెట్లు, వ్యర్థాలు, మురుగుతో నిండిపోయాయి. ఇటీవల వర్షాలు కురుస్తుండటంతో కంభం చెరువులో నీరు చేరితే పంట పొలాలకు నీరు చేరే మార్గం ఏదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంభం చెరువు ఆయకట్టు కింద కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో అధికారికంగా 6900 ఎకరాలకు సాగునీరు ఈ కాల్వల ద్వారానే చేరుతుంది. ప్రస్తుతం కాలువలున్న పరిస్థితి చూస్తే నీళ్లు ముందుకెళ్లే పరిస్థితి కనబడటం లేదు.

- అధ్వానంగా కంభం చెరువు ప్రధాన పంట కాల్వలు
- వ్యర్థాలు, చిల్లచెట్లతో నిండిపోయిన కాల్వలు
- ఆక్రమణలతో కుంచించుకుపోతున్న వైనం
- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు
- కంభం చెరువు కింద 6,900 ఎకరాల ఆయకట్టు



కంభం బస్టాండ్ వెనుక పూర్తిగా పూడిపోయిన ప్రధాన పంటకాల్వ



రావిపాడు రోడ్డులో చిల్లచెట్లతో నిండిపోయిన కాల్వ

కంభం: చారిత్రక ప్రసిద్ధి చెందిన కంభం చెరువులో నీటిని పంట పొలాలకు చేరవేస్తూ నీటితో కళకళలాడాల్సిన పంట కాల్వలు నేడు మురుగు కాల్వలను తలపిస్తున్నాయి. 10-15 అడుగుల లోతులో ఉండాల్సిన ఇరిగేషన్ కాల్వలు వ్యర్థాలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. కంభం చెరువు కింద చిన్నకంభం తూము, పెద్దకంభం తూము, నక్కల గండి తూములు ఉన్నాయి. ఈ తూముల నుంచి ప్రధాన పంట కాల్వలు ఉండగా అవి పట్టణంలోని పాత లైబ్రరీ, అర్ధవీడు రోడ్డు, కంభం బస్టాండు వెనుకవైపు, రావిపాడు రోడ్డు గుండా వెళ్తున్నాయి. ప్రస్తుతం ఈ పంటకాల్వలు చిల్లచెట్లతో నిండిపోయి అడవిని తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల డ్రైనేజీ కాల్వల్లోని వ్యర్థాలను మురుగు నీటిని దర్జాగా పంట కాల్వల్లో వదిలేస్తున్నారు. కంభం బస్టాండు వెనుక ఉన్న ప్రధాన పంటకాల్వలో బస్టాండులోని హోటళ్లు, పండ్ల వ్యాపారులు తమ వ్యర్థాలను పడేస్తున్నారు. గతంలో ఓసారి హడావుడి చేసి హోటళ్ల యజమానులు, వ్యాపారులకు సూచనలు చేసి కాలువల్లో ఎవరూ వ్యర్థాలు వేయవద్దని సూచించిన అధికారులు మళ్లీ పట్టించుకోకపోవడంతో యథా తథంగా కాలువల్లోనే పడేస్తున్నారు. పలు చోట్ల ప్రధాన పంట కాలువలకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఇరిగేషన్, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా నామమాత్రంగా వచ్చి పరిశీలించి వెళ్తున్నారే తప్పా సమస్యను పరిష్కరించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

ఆక్రమణలతో కుంచించుకుపోయిన పంటకాల్వలు:

కంభం, కందులాపురం మేజర్ పంచాయతీల్లో నుంచి ప్రధాన పంటకాల్వలు వెళ్తున్నాయి. పలుచోట్ల ఇరిగేషన్ కాలువల స్థలాలను ఆక్రమించుకొని శాశ్వత కట్టడాలు నిర్మించుకోవడంతో కాలువలు పూర్తిగా కుంచించుకుపోతున్నాయి. పంటకాల్వను ఇరువైపులా ఆక్రమణదారులు ఆక్రమించుకోవడం, మిగిలిన కాల్వల్లో చుట్టుపక్కల వారు వ్యర్థాలు పడేయటంతో కాల్వలు పూర్తిగా మూసుకుపోయి నీళ్లు వెళ్లేందుకు మార్గం లేకుండాపోయింది.

ఉపాధి హామీ పథకంలోనైనా మరమ్మతులు చేయించాలి

ఎక్కడో కొండలు, గుట్టల వెంబడి, ఎవరికీ ఉపయోగపడని చోట్ల ఉపాధి పనులు చేస్తున్నారు. అదే ఉపాధి పనులు ఇరిగేషన్ కాలువల్లో చేయిస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు రైతులు అభిప్రాయ పడుతున్నారు. కాలువల్లో నిండిపోయిన చిల్లచెట్లను, పూడికను ఉపాధి పనుల ద్వారా తొలగిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వెంటనే మరమ్మతులు చేయించాలి:

పంట కాల్వలు అభివృద్ధి చెందేలా ఇరిగేషన్ అధికారులు ఏనాడూ చర్యలు తీసుకోలేదన్న విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. ప్రస్తుతం కంభం చెరువులో 3 అడుగుల మేర నీరు ఉంది. వర్షాలు కురిసి చెరువులో నీళ్లు చేరితే కాల్వల్లో నీరు ముందుకు పోయే పరిస్థితి లేదు. చెరువులో నీళ్లు చేరితే వరిసాగు చేసుకునేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం కాలువల మరమ్మతులు చేసేందుకు సరైన సమయమని వెంటనే మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచితే రానున్న రోజుల్లో వర్షాలు పడి చెరువులో నీరు చేరితే నీరుపారేందుకు కాలువలు ఎంతో అనువుగా ఉంటాయని రైతులు చెబుతున్నారు.

పంటకాల్వలు వెంటనే మరమ్మతులు చేయాలి



ఇరిగేషన్ కాలువలు, అంతర్గత పంట కాల్వలు పూర్తిగా చిల్లచెట్లతో, వ్యర్థాలతో పూర్తిగా మూసుకుపోయాయి. అధికారులు వెంటనే కాలువల్లోని చిల్లచెట్లను తొలగించి, పూడు తీయించకపోతే చివరి ఆయకట్టు భూములకు నీరు చేరడం చాలా కష్టమవుతుంది. ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలి.

– వరికుంట్ల కోట సుబ్బయ్య, రైతు

ఎస్టిమేషన్ వేసి పంపించాం

కంభం చెరువు కింద ఉండే 5 ప్రధాన పంట కాల్వల్లో పూడికతీత, చిల్లచెట్ల తొలగింపునకు సంబంధించి ఎస్టిమేషన్ వేసి పంపించాం. పనులకు సంబంధించి మంజూరు అనుమతులు రాలేదు. వచ్చిన వెంటనే పనులు చేపడతాం.

– వెంకటేష్, ఇరిగేషన్ ఏఈ, కంభం



బస్టాండు మలుపు వద్ద ఇరిగేషన్ కాల్వ దుస్థితి



స్టార్‌సినిమా హాలు వెనుక చిల్లచెట్లతో నిండిపోయిన పంటకాల్వ



ఏబీఎం పాలెంలో అధ్వానంగా ఉన్న ఇరిగేషన్ కాల్వ

అమరావతికి ఇస్తుంది సాయమా..అప్పా



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్న

ఒంగోలు టౌన్: ఇటీవల కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధానికి రూ.15 వేల కోట్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది సాయమా లేక అప్పా అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు సుందరయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమా లేక గ్రాంటా అనేది స్పష్టంగా ప్రకటించకుండా బీజేపీ నాయకత్వం రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. కేంద్ర మంత్రి ప్రసంగంలో ఎక్కడా గ్రాంటుగా పేర్కొనలేదని, కేవలం సపోర్ట్ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. పదాల గారడీతో రాష్ట్ర ప్రభుత్వాన్ని సైతం మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుందని సందేహం వ్యక్తం చేశారు. మన రాష్ట్రం విషయంలో ఉత్తి మాటలు చెప్పిన కేంద్రం బీహారుకి మాత్రం భారీగా నిధులను ఇచ్చిందన్నారు. అధికార పార్టీ ఎంపీలు ఇంతమంది ఉండి ఏం చేస్తున్నారని, ఏం సాధించారని నిలదీశారు. చంద్రబాబును కలిసిన బ్రిక్స్ బ్యాంకు ప్రతినిధులు ఇచ్చేది కూడా అప్పుగానే ఉంటుందని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయబోమంటూనే గత బడ్జెట్ కంటే రూ.74 కోట్లను తగ్గించారని మండిపడ్డారు. శ్వేత పత్రాలను విడుదల చేయడం ద్వారా రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందన్న భావనను కల్పించి అప్పులున్నాయనే సాకుతో పన్నులు పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఆర్థిక విధ్వంసం మాటలతో భవిష్యత్తులో ఏమీ చేయలేమని, ప్రజలు సర్దుకొని పోవాలని చేప్పే ఆలోచనలు చేస్తున్నారా అనిపిస్తుందని చెప్పారు. ప్రభుత్వం అప్పుల పాలైనా పర్వాలేదుకానీ ప్రజలను మాత్రం అప్పుల పాలు చేయవద్దని సూచించారు. ఆర్థిక పరిస్థితిపై రాజకీయ విమర్శలు చేయడం వరకే చంద్రబాబు పరిమితమయ్యారని, ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచిస్తున్నట్లు లేదని చెప్పారు. కార్పొరేట్ల మీద పన్నులు వేయాలని సలహా ఇచ్చారు. ప్రకాశం జిల్లాకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, వ్యవసాయ సంఘం కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జీవి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కె మాబు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా

మద్దిపాడు: ఇసుక ట్రాక్టర్ బోల్తాపడి ముగ్గురు మహిళలకు తీవ్రగాయాలైన సంఘటన మద్దిపాడు మండలంలోని తెల్లబాడు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకుంది. మద్దిపాడు మండలంలోని కొలచనకోట గ్రామానికి చెందిన ట్రాక్టర్‌లో అక్రమంగా తెల్లబాడువైపు ఇసుక తరలిస్తూ.. గుండ్లకమ్మ కాలువ సమీపంలో ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించేందుకు సడన్ బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ తిరగబడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు తీవ్రగాయాలవగా, మరో ముగ్గురు వ్యక్తులకు స్వల్పగాయాలయ్యాయి. మహిళల్లో ఒకరి తలకు తీవ్రగాయం కాగా, మరో మహిళకు కుడి చేయి విరిగింది. ఇంకో మహిళకు మోచేతి వద్ద ఎముక చిట్లింది. వారిని 108లో ఒంగోలు జీజీహెచ్‌కి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.

ఇంటర్నేషనల్ మాస్టర్ గేమ్స్ విజేతకు అభినందనలు



జ్యోత్స్నాదేవిని సత్కరిస్తున్న పాఠశాల హెచ్ఎం, తదితరులు

ఒంగోలు: పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో రాణించి విజేతగా నిలిచిన వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.జ్యోత్స్నదేవిని ఒంగోలు పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సత్కరించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం బంకా లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు క్లీవ్‌లాండ్‌లో నిర్వహించిన 50 మీటర్ల స్విమ్మింగ్ పోటీల్లో అంతర్జాతీయ మాస్టర్స్ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించడం జిల్లాకే కాకుండా ప్రత్యేకంగా తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు డీవీ సుబ్బారావు, ఓ నరసింహశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి

టంగుటూరు: జిల్లాలో గృహ నిర్మాణాలకు సంబంధించి పెండింగ్ బకాయిలు త్వరగా చెల్లించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖాధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందితో శనివారం రాత్రి మంత్రి సమీక్షించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సిమెంటు ఇవ్వడంతో పాటు బిల్లులు త్వరగా చెల్లించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో సుమారు రూ.50 కోట్ల మేరకు పెండింగ్ బకాయిలున్నట్లు అధికారులు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల బాధ్యతలడిగి తెలుసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్ వ్యవస్థపై త్వరలో కమిటీ వేసి అధ్యయనం చేస్తామని, కమిటీ నివేదిక అనంతరం విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు. ఆగస్టు 1న ఉదయం 6 నుంచి 10 గంటల్లోపే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణశాఖ పీడీ పేరయ్య, ఈఈ శ్రీనివాస ప్రసాద్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్ద బారులుదీరిన భక్తులు, (ఇన్‌సెట్‌లో) గ్రామోత్సవంలో దర్శనమిస్తున్న అమ్మవారు

బ్రహ్మాండం.. బ్రహ్మోత్సవం...

కొత్తపట్నంలో శ్రీ నాంచారమ్మతల్లి బ్రహ్మోత్సవాలను అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఐదేళ్లకోసారి ఆరు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరిగే బ్రహ్మోత్సవాలు ఈ నెల 24వ తేదీ ప్రారంభమయ్యాయి. శనివారం నాలుగో రోజు రేణుకా యుద్ధం ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యుత్ ప్రభలు, విద్యుత్ దీపాల అలంకరణలతో ఆలయంతో పాటు పరిసరాలన్నీ ధగధగలాడాయి. ప్రత్యేక వేషధారణలు, భారీ సంఖ్యలో భక్తుల సమక్షంలో అమ్మవారికి కన్నుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. కొత్తపట్నంతో పాటు చుట్టుపక్కల రహదారులన్నీ భక్తులతో నిండిపోయాయి.



విద్యుత్ ప్రభలు, లైటింగ్‌తో ఆలయాలు..



విద్యుత్ దీపాలంకరణలో ఆలయాలు



భారీగా తరలివచ్చిన భక్తులు

ఇవేం నాటకాలు మోదీ

- కేంద్ర బడ్జెట్లో రైతులకు అన్యాయం
- నిరసనగా ఈ నెల 29న బడ్జెట్ ప్రతుల దహనం
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ఒంగోలు టౌన్: దేశంలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు జీవితాంతం కృషి చేసిన మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్, డాక్టర్ స్వామినాథన్‌లకు చనిపోయిన తర్వాత భారతరత్న పురస్కారాలిచ్చి, బతికి ఉన్న రైతులకు మాత్రం ఆకలిచావులను బహుమతిగా ఇవ్వడం నాటకాలు కాకుండా మరేమిటి మోదీ అంటూ సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ప్రశ్నించారు. శనివారం స్థానిక మల్లయ్య లింగం భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి చేసిన దగాను నిరసిస్తూ ఈ నెల 29వ తేదీ బడ్జెట్ ప్రతులను దహనం చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్ రైతాంగం, కార్మిక, నిరుపేద, గ్రామీణ ప్రజల వ్యతిరేక సంస్కరణలను ముందుకు తీసుకెళ్లేలా ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలతో దేశం పరిస్థితి శ్రీలంక, పాకిస్థాన్, గ్రీస్‌లను గుర్తుకు తెస్తోందని చెప్పారు. బీహారుకు భారీగా గ్రాంటు రూపంలో నిధులిచ్చిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లను అప్పుగా సమకూర్చుతామని చెప్పడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘ జిల్లా కార్యదర్శి ఎస్.లలితకుమారి విమర్శించారు. విభజన హామీలు సాధించేందుకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో భరతభూమి సంఘ జిల్లా కార్యదర్శి నాగరాజు, పీవీఆర్ చౌదరి, కరవది సుబ్బారావు, కంకణాల ఆంజనేయులు, పాటిబండ్ల సిద్దయ్య పాల్గొన్నారు.

వచ్చే నెల 3న ట్రిపుల్ ఐటీ రెండో విడత జాబితా

చీమకుర్తి: రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీ కాలేజీలో ఇప్పటి వరకు జరిగిన మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసినట్లు ఒంగోలు ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.అమరేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఒంగోలుతో పాటు శ్రీకాకుళం, నూజివీడు, ఆర్కే వ్యాలీలో మొత్తం 4,140 సీట్లు ఉండగా, వాటిలో మొదటి విడత అడ్మిషన్ల కౌన్సిలింగ్‌లో 3,396 సీట్లు భర్తీ అయినట్లు చెప్పారు. ఇంకా భర్తీకానటువంటి 744 సీట్లకు అర్హత కలిగిన విద్యార్థుల వివరాలతో కూడిన లిస్టును వచ్చే నెల 3న విడుదల చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన విద్యార్థులు వారు ప్రస్తుతం కోరుకున్న క్యాంపస్ ప్లేస్‌లను మార్చుకోదలచుకుంటే ట్రిపుల్ ఐటీకి సంబంధించిన వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొదటి విడతలో ఎంపికైన వారు కౌన్సిలింగ్‌కు హాజరుకాలేకపోతే వారు మళ్లీ ట్రిపుల్ ఐటీ వెబ్‌సైట్లో ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి విడతలో సీటు రానటువంటి వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. వారి మెరిట్ ప్రకారం రెండో లిస్ట్‌లో ఎంపిక చేయబడతారన్నారు. మొదటి విడతలో ఎంపికైన విద్యార్థులు ఆగస్టు 19, 20 తేదీలోపు వారు ఎంపికైన క్యాంపస్‌లో తరగతులకు హాజరుకావాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన అనిల్‌కుమార్

పుల్లలచెరువు: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందగా, మరో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన పుల్లలచెరువు మండలంలో కొమరోలు హైవేపై శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోటార్ సైకిల్, జేసీబీ ఢీకొనడంతో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని రెడ్డిపాలేనికి చెందిన చూపూరి అనిల్‌కుమార్ మృతిచెందాడు. తీవ్రగాయాలైన మరో వ్యక్తిని యర్రగొండపాలెంలోని వైద్యశాలకు తరలించారు. పుల్లలచెరువు ఎస్సై ఫిరోజ్‌ఫాతిమా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి విచారణ చేపట్టి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచి
ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001. ఫోన్: 08592-284066
Email: ubin0817830@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యస్‌బియంసి బ్రాంచ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ)చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ /ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ - సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు. ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వారి చార్జికి లోబడి ఉంటాయి.

1. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1. శ్రీ పర్వతరెడ్డి కిషోర్ కుమార్, (ఋణగ్రహీత) తండ్రి: నాగేశ్వరరావు, డి.నెం.40-16-17, గోపాల్ నగర్, 4వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523001, 2. శ్రీమతి పర్వతరెడ్డి సునీత, (కో-ఋణగ్రహీత) భర్త: కిషోర్ కుమార్, 40-16-17, గోపాల్ నగర్, 4వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523001, 3. శ్రీమతి పర్వతరెడ్డి కృష్ణ కుమారి, ((సహ-ఋణగ్రహీత) భర్త: నాగేశ్వరరావు, 1-86-1, గోపాల్ నగర్, 4వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523001,
డిమాండ్ నోటీసు తేది: 09-05-2024 స్వాధీనత తేది: 23-07-2024
బకాయిమొత్తం: రూ. 10,29,674/- (అక్షరాల పది లక్షల ఇరువై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ.
తనఖాపుంచబడిన ఆస్తుల వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు గ్రామము, ఒంగోలు, గోపాల్ నగర్ ఎక్స్‌టెన్షన్, 4వ లైను, గౌతమి ఇ టెక్నో స్కూల్ దగ్గర, యస్.నెం.69/3, డి.నెం.1-86-1-2 నందు శ్రీమతి పర్వతరెడ్డి కృష్ణ కుమారికి చెందిన 206.11 చ॥గ॥ల విస్తీర్ణముగల భూమి అందులో నిర్మించిన ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : బజారు -35 అ॥, దక్షిణం : యద్ద విజయలక్ష్మి యొక్క పెంకుటిల్లు -53 అ॥, పడమర : తాటిపర్తి బ్రహ్మారెడ్డి యొక్క ఆస్తి -35 అ॥, ఉత్తరం : షేక్ అబ్దుల్ కరీమ్ యొక్క ఆస్తి -53 అ॥.(ది.27-10-2004 నాటి రిజిస్టర్డ్ దస్తావేజు నెం.6335/2004 ప్రకారం)

2. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1) శ్రీ పర్వతరెడ్డి కిషోర్ కుమార్, తండ్రి : నాగేశ్వరరావు, 40-16-17, గోపాల్ నగర్, 4వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523001, అడ్రస్ -2 : ఫ్లాట్ నెం.4, 3వ అంతస్తు, కెఆర్‌ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్, రాజీవ్ నగర్, ఒంగోలు. 2) శ్రీమతి పర్వతరెడ్డి సునీత,((సహ-ఋణగ్రహీత) భర్త : కిషోర్ కుమార్, 40-16-17, గోపాల్ నగర్, 4వ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523001. అడ్రస్-2: ఫ్లాట్ నెం.4, 3వ అంతస్తు, కెఆర్‌ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్, రాజీవ్ నగర్, ఒంగోలు.
డిమాండ్ నోటీసు తేది: 09-05-2024 స్వాధీనత తేది: 23-07-2024
బకాయిమొత్తం: రూ.25,65,214/- (అక్షరాల ఇరువై ఐదు లక్షల అరవై ఐదు వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ.
తనఖాపుంచబడిన ఆస్తుల వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, రాజీవ్‌నగర్, టి.యస్.నెం.704, బ్లాక్ నెం.14, వార్డు నెం.1, సమీప డోరు నెం.2-1-238 నందు మొత్తం 1750.00 చ॥గ॥ల విస్తీర్ణము లోని కెఆర్‌ఆర్ హైట్స్ అపార్ట్‌మెంట్, 3వ అంతస్తులో శ్రీ పర్వతరెడ్డి కిషోర్ కుమార్, తండ్రి : నాగేశ్వరరావుకు చెందిన 1080 చ॥అ॥ల బిల్టప్‌ఏరియా గల ఫ్లాట్ నెం.4 (స్టిల్ట్ ఫ్లోర్ లోని ఉమ్మడి ఏరియా మరియు కారు పార్కింగ్ ఏరియా కలుపుకొని) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 35.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. స్థలమునకు హద్దులు : తూర్పు : 40 అ॥ల రోడ్డు, దక్షిణం : ఇతరుల యొక్క ఆస్తి, పడమర : ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం : 20 అ॥ల రోడ్డు. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు : శూన్యాకాశము, దక్షిణం : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : ఉమ్మడి వరండా. (ది.22-08-2017 నాటి రిజిస్టర్డ్ దస్తావేజు నెం.6059/2017 ప్రకారం).

3. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1 M/S. పూర్ణిమ రెడిమేడ్ టెక్స్‌టైల్స్ & తయారి, ప్రొప్రైటర్ : శ్రీమతి దేవతు పుష్పలత, ఇంటి నెం.13-1-15, త్యాగరాజ మందిరం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001, 2) శ్రీమతి దేవతు పుష్పలత, భర్త : సాంబశివరావు, ఇంటి నెం.14-1-45(డి), గంటాపాలెం, త్యాగరాజ మందిరం ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001, 3. శ్రీ దేవతు సాంబశివరావు, తండ్రి: దేవతు నాగభూషణం, ఇంటి నెం.14-1-45(డి), గంటాపాలెం, త్యాగరాజ మందిరం ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001
డిమాండ్ నోటీసు తేది: 09-05-2024 స్వాధీనత తేది: 23-07-2024
బకాయిమొత్తం: రూ. 10,10,009/- (అక్షరాల పది లక్షల పది వేల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ.
తనఖాపుంచబడిన ఆస్తుల వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్, వెంగముక్కపాలెం గ్రామపంచాయతీ, మామిడిపాలెం గ్రామము, హర ఎక్స్‌పోర్ట్స్ వెనుకవైపు, యస్.నెం.7/1, ప్లాట్ నెం.126 నందు శ్రీ దేవతు సాంబశివరావుకి చెందిన 36.00 గదులు లేదా 288.00 చ॥గ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీభూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.127, దక్షిణం : ప్లాట్ నెం.125, పడమర : 30 అ॥ల వెడల్పు గల రోడ్డు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు గల రోడ్డు.(ది.16-10-1982 నాటి రిజిస్టర్డ్ దస్తావేజు నెం.5593/1982 ప్రకారం)

తేది: 23-07-2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఒంగోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచి, ఒంగోలు

నిర్మాణాలు కూల్చి వేశారు

- కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వైఎస్సార్ సీపీ నేత ఫిర్యాదు

టంగుటూరు: తన స్థలంలో నిర్మించుకున్న మూడు షెడ్‌ను అక్రమంగా కూల్చారని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు మండలంలోని కాకుటూరివారిపాలేనికి చెందిన వైఎస్సార్ సీపీ నేత మార్బూరి వెంకటరావు ఫిర్యాదు చేసినట్లు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ కుటుంబానికి సంబంధించిన ఆస్తిపై సెక్రటరీ జాన్ బాషా, తెలుగుదేశం నాయకులు కన్నేశారన్నారు. సర్వే నంబర్ 519 -2లో ఉన్న ప్లాట్ 61 లోని 2.5 సెంట్లలో వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకొనే మూడు షెడ్‌లను నిర్మించుకున్నానని చెప్పారు. అయితే కొంత మంది తెలుగుదేశం కార్యకర్తలు జేసీబీ సహాయంతో కూల్చి వేశారని వాపోయారు. తనకు రూ. 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. అలాగే కాలనీలోని డీకే పట్టాలు అయిన పార్కు, గుడి, బడి స్థలాలను ఆక్రమించి బ్యారెన్లు, షెడ్‌లు నిర్మించుకొన్నారని.. అయితే పంచాయతీ సెక్రటరీ జాన్ బాషా వాళ్ళతో కుమ్మకై వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. రజకుడునైన తనకు ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి



సైనికుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

- అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు అర్బన్: అమరవీరులైన సైనికుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి స్ఫూర్తిని ప్రతిఒక్కరూ తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్థానిక ప్రకాశం భవనంలో శనివారం నివాళులర్పించారు. అనంతరం కార్గిల్ యుద్ధంలో మరణించిన అమరవీరులైన సైనికుల కుటుంబ సభ్యులను సత్కరించారు. అమరవీరుడు కురాకు బాలయ్య తల్లి కురాకు కాశమ్మ, పి.శ్రీనివాసరావు భార్య పి.రాజేశ్వరి, క్షతగాత్రుడు కొమ్మునూరి వీరయ్య, పీహెచ్ కృపావలి, జాన్సన్, డీవీ రామయ్యలను కలెక్టర్ సత్కరించారు. జిల్లాకు చెందిన మాజీ సైనికులు, వితంతువులకు కార్గిల్ విజయ్ దివస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.రజని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కందిపప్పు, బియ్యం సబ్సిడీ దుకాణం బంద్



కందిపప్పు, బియ్యం దుకాణం ఇదే..

సింగరాయకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ ధరలపై కందిపప్పు, బియ్యం అందజేస్తున్నామని ఆర్భాటంగా ఏర్పాటు చేసిన దుకాణాలు మూణ్ణాళ్ల ముచ్చటగా మారాయి. ఈ దుకాణాలకు ప్రజల నుంచి స్పందన కరువైంది. కందిపప్పుపై కేవలం 10 రూపాయల సబ్సిడీ ఇవ్వగా.. బియ్యం రూ. 48, రూ. 49కు అందిస్తున్నారు. బియ్యం ధరలు బయట మార్కెట్‌లో కూడా ఇదే విధంగా ఉన్నాయి. దీనికి తోడు ప్రభుత్వ దుకాణాల్లో కొనే బియ్యం నాణ్యతపై భరోసా లేకపోవటంతో ప్రజలు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఈనెల 18వ తేదీన దుకాణం ప్రారంభిస్తే కేవలం 5 కేజీలు కందిపప్పు, నాలుగు 25 కేజీల బస్తాల బియ్యం మాత్రమే అమ్ముడు పోయాయని దుకాణం నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో రెవెన్యూ అధికారులు ఈ దుకాణాలు నిర్వహిస్తుండగా, ఇక్కడ మాత్రం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం సుమారు 3.30 గంటల సమయంలోనే దుకాణం మూసి వేశారు. ఇటీవల దుకాణం సరిగా తీయటం లేదని తహసీల్దార్‌కు ఫిర్యాదులు అందటంతో దుకాణం తెరిచే బాధ్యతను రెవెన్యూ సిబ్బందికి అప్పగించారు. ప్రస్తుతం తహసీల్దార్ బదిలీపై వెళ్లటంతో దుకాణాన్ని పట్టించుకునే వారు లేరనే విమర్శలు ఉన్నాయి. ఈ దుకాణం తమకు భారంగా మారిందని అటు అధికారులు, ఇటు అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అద్దె, నిర్వాహకుడికి జీతం ఇస్తారో లేదో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. అయితే ఈ దుకాణాలకు సంబంధించి సింగరాయకొండ, కొండపిలో మాత్రమే బియ్యం, కందిపప్పు అందుబాటులో ఉండగా టంగుటూరు, పొన్నలూరు, జరుగుమల్లి కౌంటర్లలో బియ్యం తప్ప కందిపప్పు రాలేదని, మర్రిపూడిలో మూడు దుకాణాలు ప్రారంభించినా కందిపప్పు, బియ్యం రాలేదని ఆయా మండలాల ప్రజలు తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ సంప్ర। । జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677 [G-912]
- మంగమూరు రోడ్డులో ఇండిపెండెంట్ హౌసెస్ ఫ్లాట్స్ మరియు ఓపెన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 7386498389 [C-800324]

PLOT FOR SALE

- కాజా, కంతేరు, తాడికొండ, పెదపరిమి అమరావతి మొదలగు అన్ని గ్రామాల నందు పొలములు, లేఅవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచిన/కొనదలచినవారు. 9000434754. [T-3404]

LAND FOR SALE

- ఫామ్‌ల్యాండ్స్ (ఎర్రచందనం, మహాగని మొక్కలు) ఒంగోలు బస్టాండ్ నుండి కేవలం 10 కి॥మీ॥ మాత్రమే 3.5 సెంట్లు 3,50,000/- మాత్రమే ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ ✆ 89770 20021, 96590 10999 [O-793723]

HOUSE FOR SALE

- ఒంగోలు నిర్మల్ నగర్, నారాయణ పబ్లిక్ స్కూల్ ప్రక్కన గల 31 గదుల ఇల్లు అమ్మబడును. గది రూ.8.10 Lakhs Cell.9849076724, 9949054556 [C-800331]

Services

CONSULTANCY

- యూరప్‌లో పార్ట్‌టైం జాబ్ & స్టడీ అవకాశం మంచి జీతం, ఫుడ్ డెలివరీ మరియు హెల్పర్స్ Q: ఇంటర్ / డిగ్రీ. సం॥ మనోజ్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ, ఒంగోలు. ✆ 97017 87381 [O-793741]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Wanted

- ఫైనాన్షియల్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్... ఏరియా ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ స్టాఫ్, టెలికాలర్స్ M/Fవెంటనే కావలెను. Q:10thtoడిగ్రీ,ఇంటర్వ్యూస్ 29th, 30th జూలై సంప్ర॥ ✆ 96032 55415 [O-793742]
- ఒంగోలు, కందుకూరులో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు అర్జంట్‌గా కావలెను. 12గం॥డ్యూటీ, మంచి జీతం కలదు. MSK సెక్యూరిటీ సర్వీసెస్. సంప్ర॥ ✆ 83283 64242, 70135 49894. [O-793743]
- ఒంగోలు సమీపంలో ప్రముఖ స్కూటీ షోరూం నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం : 12K నుండి 15K వరకు. సంప్ర॥ ✆ 79976 38005, 79972 26984 [O-793739]
- ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ సూపర్‌వైజర్, గార్డ్స్ కావలెను. చీమకుర్తి, రామతీర్థం ప్రాంతాలలో కావలెను. ఉచిత భోజనం వసతి కలదు. 12 గంటలు డ్యూటీ. జీతం: 12K నుండి 15K, వయస్సు 20 సం॥ - 50 సం॥ లోపు వారు కావలెను. సంప్రదించవలసిన నెం. ✆ 84648 05330. [O-793810]
- డైరెక్ట్ జాయినింగ్: బీరు, టుబాకో, గ్రానైట్, రొయ్యలు, పౌల్ట్రీ, ఫార్మా కంపెనీలలో సూపర్‌వైజర్స్, స్టోర్ ఇన్‌ఛార్జి, డ్రైవర్స్, Ex-ఆర్మీ, ITI, Dip. All, కా॥ PF, ESI, జీ: 18-32 వేలు. ✆ 94929 07990 [B-782137]
- విజయవాడలో NRI / సంపన్నుల ఇళ్ళ వద్దే ఉండి పెద్దవారిని / బెడ్ పేషెంట్‌లని చూసుకొనుటకు కేర్ టేకర్స్ M/F, ఆయాలు, నర్సులు కావలెను. మంచి జీతం, వసతి, సదుపాయం. ✆ 91608 35559, 98850 25559 [B-178]
- యర్రగుంట్ల ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥, PF, ESI & వీక్లీ ఆఫ్స్, వ: 25-40, Q: 10th Pass & above. ✆ 95057 25641, 92463 25282 [B-782141]
- పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-800428]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02762